ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 03 నవంబరు , 2025 | పేజీలు : 04




ప్రభుత్వ సహకారంతో.. ఉద్యోగుల సమస్యలకు మోక్షం !

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

## డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి : వై. దామోదర్‌రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** డిసెంబర్ 26 న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వై దామోదర్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి మండల, పట్టణ సమితిల సమావేశం మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వై దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ మరింత బలపడటానికి వామపక్ష ప్రజాతంత్ర శక్తులు కోరుకుంటున్నవని ఈ నేపథ్యంలో శతవసంతాల సభ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి 5000 మందిని సమీకరించాలని పిలుపునిచ్చారు. యూపీఏ 1 ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ కృషిచేసిందని తెలిపారు. అటవీ హక్కుల చట్టం ద్వారా దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షలకు పైగా కుటుంబాలు కోటి ఎకరాల భూమిపై హక్కు పొందేందుకు సిపిఐ పోరాడిందని అన్నారు. అలాగే సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు మాట్లాడుతూ 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని చెప్పారు. రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తాం ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తాం లాంటి ప్రజాకర్షక నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేమీ అమలు చేయడం లేదని దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని విమర్శించారు. 6 దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగా పరిశ్రమలను సైతం ప్రైవేటుకు కట్టబెడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, నాయకులు చొప్పరి సత్తయ్య, బబ్బురి అంజమ్మ, మరిపెల్లి రాములు, బద్దం వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, కూరాకుల అబ్బులు, బింగి కృష్ణ, ఎదునూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వీరేశం

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామాలలోని కాటన్ పరిశ్రమలలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆదివారం స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతుల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిని సిసిఐ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను రైతులు పొందాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిసిఐ కేంద్రాలలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వెల్మినేడు గ్రామ పంచాయతి పరిధిలో నిర్మించిన ఫాబెక్స్ స్టీల్ స్ట్రక్చర్ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జగ్గయ్యపేట, మైలవరం శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య, వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెల్మినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, బొంతల అంజిరెడ్డి, మారగోని అంజనేయులు, వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# 20న సిపిఐ జాత నేరేడుచర్లకు రాక

## కరపత్రం ఆవిష్కరించిన పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ (నేరేడుచర్ల) :** సిపిఐ పార్టీ 100వ వార్షికోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ప్రచార జాత సూర్యాపేట జిల్లాలో తొలుత నేరేడుచర్లలో ఈనెల 20న రానున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం నేరేడుచర్ల మండలం కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ప్రజాభవన్‌లో పార్టీ 100వ వార్షికోత్సవాల కరపత్రాలను విడుదల చేసిన ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో 100 సంవత్సరాల చరిత్ర గల ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. 1925 డిసెంబర్ 26న మొట్టమొదటి కమ్యూనిస్టు సెల్ భారతదేశంలో ఏర్పడిందని ఆనాటి నుంచి ఈనాటి వరకు అన్ని ప్రజాఉద్యమాలకు నాయకత్వం వహించి కార్మిక, కర్షక, మహిళ, విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య నిలబడి ప్రజల కొరకు పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. మహోన్నత పోరాట చరిత్ర సిపిఐ సొంతం అని, సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ అని గర్వంగా ప్రకటించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా అధికారంలో భాగస్వామ్యం ఉన్నా లేకపోయినా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సిపిఐ ముందుకు కొనసాగుతుందని అన్నారు. కొన్ని పార్టీలు అధికారం కోల్పోగానే కనుమరుగైపోతున్నాయని మరి కొందరు అధికారం పోగానే పార్టీలు మారుస్తున్నారని కానీ నిబద్ధత గల సిపిఐ కార్యకర్త ఆజన్మాంతం ఎర్ర జెండ భుజాన వేసుకొని ఆ పార్టీ సిద్ధాంతాల కోసమే పని చేస్తాడన్నారు. ఇది చరిత్ర చెబుతున్న సత్యమని అన్నారు. ఈ వందేళ్ళ కాలంలో భారతదేశంలో అనేక పార్టీలు పుట్టాయని పోయాయని కానీ సిపిఐ పార్టీ ఒక్కటే భారతదేశంలోని 29 రాష్ట్రాలలో మనుగడలో ఉందన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా వారికి గుర్తుకు వచ్చేది ఎర్రజెండా అనే విషయాన్ని అందరూ గమనించాలని అన్నారు. వారి హృదయాలలో ఎర్ర జెండా ఎప్పుడు సజీవంగా ఉంటుందని భూమి ఆకాశం ఉన్నంత కాలం, మనిషి ఉన్నంతకాలం, ఆకలి ఉన్నంత కాలం, పోరాటం ఉన్నంత కాలం కమ్యూనిస్టు పార్టీ సజీవంగా ఉంటుందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, బిసి హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, శివ, హేమంత్ ఉన్నారు.



# పైలట్ పద్ధతిలో జనగణన



**ప్రజాపక్షం/నల్లగొండ(తిప్పర్తి):** జనగణన కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి మండలంలో నిర్వహించనున్న 2027 జనగణన ముందస్తు కార్యక్రమాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ లను ఆదేశించారు. 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 3 ప్రాంతాలలో ముందస్తు గణన కార్యక్రమాన్ని పైలట్ పద్ధతిలో చేపట్టేందుకు ఎంపిక చేయగా, పట్టణ ప్రాంతం లో జిహెచ్ఎంసి, గ్రామీణ ప్రాం తంలో తిప్పర్తి మండలం,గిరిజన ప్రాంతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు ఉన్నాయి. ఇందులో భాగంగా తిప్పర్తి మండలంలోని మామిడాల, ఇండ్లూరు, సర్వారం, తిప్పర్తి ,జంగారెడ్డిగూడెంలలో జనగణన చేయనున్నారు. ఇందుకుగాను 35 మంది ఎన్యుమరేటర్లు,6 మంది సూపర్వైజర్లకు ఉద్దేశించి తిప్పర్తి రైతు వేదికలో ఆదివారం నుండి 3 రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటి సారిగా డిజిటల్ పద్ధతిలో జనగణన నిర్వహిస్తున్నందున ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు వస్తే రాష్ట్ర స్థాయికి ఈ సమస్యలను తీసుకువెళ్లడం ద్వారా సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ ముందస్తు జనగణన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి15 వరకు పైన పేర్కొన్న 5 గ్రామాలలో ఎన్యుమరేటర్లు ఇండ్లకు వెళ్లి మొబైల్ యాప్‌లో ఇండ్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుంది. అనంతరం ఈనెల15 నుండి30 వరకు ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన ప్రొఫార్మాలో డిజిటల్ విధానంలో జనాభా లెక్కలను పూర్తి వివరాలతో సేకరించడం జరుగుతుంది. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రాష్ట్ర గణాంక శాఖ జెడి లాజరస్, ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ ఉన్నారు.



## నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించాలని రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని తేర్యాలతో వివిధ గ్రామాలలో తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను, ఐకెపి సెంటర్లను, పిఏసిఎస్ సెంటర్లను జగన్మోహన్ రెడ్డి కలిసి సందర్శించారు. ఈ కార్యక్ర మంలో పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జోరుక ఎల్లేష్, గాజుల బాలరాజ్, బాలగాని ముత్యాలు, చిన్నం రమేష్, బొంగు భాస్కర్, శ్రీరాముల శ్రీను, బొంగు వెంకటేష్, నరసింహ, అంజయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి** : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె యాకూబ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో పార్టీ జనరల్‌బాడీ సమావేశం జిలకర పెంటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.2500లు వెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరారెడ్డి, మార్కపుడి వీరస్వామి, పోలేపల్లి లచ్చయ్య, నాగవల్లి రాంబాబు పాల్గొన్నారు.

## నేడు సూర్యాపేటకు సినీనటి అనసూయ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సాయి సంతోషి జ్యూయలర్స్ వారి మణిముఖుర జ్యూయలర్స్ షాప్ సోమవారం గాంధీ బొమ్మ దగ్గర అట్టహాసంగా ప్రారంభంకానుంది. ఈ జ్యూయలరీ షాప్ ప్రారంభ మహోత్సవానికి సినీ నటులు, జబర్దస్త్ యాంకర్, పుష్ప సినిమా ఫేం అనసూయ భరద్వాజ్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జ్యూయలరీ షాప్ యజమాని కిషోర్ మాట్లాడుతూ అతి తక్కువ ధరలకే జ్యూయలరిని సూర్యాపేట ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ప్రారంభోత్సవం సందర్భంగా రూ.2,50,000లకే గోల్డ్, డైమండ్ లైట్ వెయిట్ జ్యూయలరీని కస్టమర్స్ కోసం ఆఫర్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రధాన జంక్షన్‌లలో పెద్దఎత్తున ఫ్లెక్సీలను, హోర్డింగ్స్‌ను ఏర్పాటు చేశారు.




## విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ




**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొండూరు మండల పరిధిలోని దిలావర్ పూర్‌లో బియాండోనర్ సంస్థ సహకారంతో ఆక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో యాభై మంది విద్యార్థులకు చలికాలం స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బియాండోనర్ సంస్థ ఫౌండర్ శివమణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పిల్లల కోసం స్వెటర్లు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తామని, విద్యార్థులకు హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో బాధ్యతగా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్‌పి ప్రతినిధులు చంద్రకళ, శోభారాణిలు సమన్వయం చేయగా బియాండోనర్ సంస్థ ప్రతినిధి మౌలాలి, ఆక్షన్‌ఎయిడ్ ఎల్ఆర్పి కోఆర్డినేటర్ కవిత పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్నారు



**ప్రజాపక్షం/చిట్యాల:** ఏండ్ల తరబడి పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను పాలకులు కాలరాస్తున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సిఐటియు మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాల్సిన పాలక పక్షాలు పది, పన్నెండు గంటల గంటల పనిని కొనసాగించే కుట్ర జరుగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన నాలుగు రకాల లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. నాయకులు జిట్ట నగేష్, పబ్బు స్వామి, వడ్డెపల్లి శంకర్, సుక్క నర్సింహ్మా, కల్లూరి నారాయణ రెడ్డి, పాల లక్ష్మయ్య, జనపాల జ్యోతి, సిరిపంగి యాదయ్య, అరూరి మల్లుష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, నూతన మండల కన్వీనర్‌గా జిట్ట నగేష్ ఎన్నికయ్యారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి




**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. ఆదివారం వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ రాష్టంలో సీపీఎం నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం 64వేల పేద కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం మౌలిక సదుపాయాలు కల్పించి తీవ్ర పేదరికం జయించి దేశంలోనే అగ్రస్థానంలో కేరళ ప్రభుత్వం నిలిచిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశం ముందు సగర్వంగా ప్రకటించిందని కార్యక్రమంలో సీపీఎం సీనియర్‌నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెల్ల నరసింహాచారి, నాయకులు ఆవనగంటి నగేష్, బర్ల బాబు రావు, కర్రె బాలయ్య, పున్న దత్తాద్రి, ఆవనగంటి స్వామి, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల నవీన్, అంకెం నాగరాజు, హరీష్, తాటిపాముల మహేష్, భిక్షం, చెన్ను స్వామి పాల్గొన్నారు.

## బొల్లం, మేము బహిరంగ చర్చకు సిద్ధం

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం (బాబు)



**ప్రజాపక్షం/ కోదాడ** : కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గలలో గత 20 నెలలుగా జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఉత్తమ్ దంపతులపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గత ఐదు సంవత్సరాల కోదాడలో మీహాయంలో జరిగిన పాలన, ప్రస్తుత 20 నెలల పాలనపై బహిరంగ చర్చకు మాపార్టీ, మేము సిద్దంగా ఉన్నాం. సమయం, తేది, స్థలం తెలియజేస్తే బహిరంగ చర్చకు సిద్దమేనాని మాజీ కోదాడ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్‌నాయకులు ఏర్నేని వెంకటరత్నం బాబు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు సవాల్ విసిరారు. ఆదివారం వారి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రుపాయలతో నిధులతో కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గలు అభివృద్ధి పథంలో పరుగుతీయటాన్ని ఓర్వలేక తప్పుడు ఆరోపణల చేస్తున్న మీకు ప్రజాక్షేత్రంలో పరాభావం తప్పదని అన్నారు. అవినీతికి కేరాఫ్ మీరు మీ సన్నిహితులు అందుకు నిదర్శనం సిఎం సహాయ నిధికి అవినీతికి పాల్పడిన జైలు పాలైన మీ సన్నితులే మీ అవినీతికి నిలువేత్తు సాక్ష్యం. గతంలో వ్యాపారులు మీ కే ట్యాక్స్, ఎం ట్యాక్స్‌లతో విసిగి వేసారిన వారు ప్రస్తుతం ఏలాంటి ట్యాక్సులు లేకుండా ప్రశాంతగా తమ వ్యాపారలను నిర్వహించుకుంటున్నారు. మీ పరిపాలనలో నియోజవర్గ వ్యాప్తంగా జరిగిని అవినీతి, అధికార దుర్వినియోగానికి గురైై ప్రజలు సరైన సమయంలో బారీ మెజార్టితో ఎన్. పద్మావతిని గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం నియోజవర్గ ప్రజలు గుండెల మీద చేయివేసుకుని హాయిగా ఎవరి పనులు వారు చూసుకుటు శాంతియుతంగా జీవనం సాగిస్తున్నారు. మీరు ఎప్పుడు బహిరంగ చర్చకు పిలిచిన మేము, మాసైన్యం సిద్దంగా ఉన్నాం. ఈ సమావేశంలో నలజాల శ్రీనివాసరావు, పారా వెంకటేశ్వర్లు, నెమ్మది దేవమని, వంగవీటి శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఎం.డి ఖాజమొనిద్దిన్, రావెళ్ల కృష్ణారావు, వంటిపులి శ్రీనివాస్, మల్లు వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరావు, సత్యనారా యణ, పెద్ద వేలాద్రి, బొలిశెట్టి రాములు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/గరిడేపల్లి** : మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198485 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. 40 సంవత్సరాల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు. వారు ఆడిన ఆటలను చేసిన చిలిపి పనులను గుర్తు చేసుకున్నారు. నేటి స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు. 40 సంవత్సరాల తరువాత తామంతా ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆటపాటలతో సరదాగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నారాయణరెడ్డి, వీరబాబు, విజయ కుమారి, పూర్వవిద్యార్థులు ఎడవెల్లి వెంకటరెడ్డి, కంబాలపల్లి వెంకటనారాయణ, కడియం వెంకట్‌రెడ్డి, అనంతరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణస్వామి వ్రతం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్తీక మాసం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకోని పట్టణంలోని హానుమాన్‌పేట షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం సాముహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గోవింద్‌పాండే ఆధ్వర్యంలో స్వామివారికి ధూపదీప నైవేద్యాలతో శతనయన స్వామి వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు, దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దయాకర్, నీలా పాపారావు, పెండ్యాల పద్మ, గంధం సైదులు, పంతులు శ్రీనివాస్, గార్లపాటి శ్రీనివాస్, విజయ, కీర్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారపు వెంకన్న ఏకగ్రీవం




**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన శారీరక విద్యా ఉపాధ్యాయుడు (PET) సూరారపు వెంకన్న S/o సాయిలు హైదరాబాద్లోని పల్లవి మోడల్ స్కూల్లోలో జరిగిన తెలంగాణ రోప్ స్కిప్పింగ్ జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గ్రామీణ స్థాయి నుంచి అనేకమంది విద్యార్థులను రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలకు తీసుకెళ్లి ప్రోత్సహించడంలో వెంకన్న చూపిన కృషి ప్రశంసనీయమైంది. ఆయన ఎన్నిక సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచర ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## హరీష్‌రావును పరామర్శ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రి హరీష్‌రావు తండ్రి సత్యనారాయణ రావు స్వర్గస్థులైన సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో హరీష్‌రావు నివాసంలో బిఆర్ఎస్ నాయకులు హరీష్‌రావును పరామర్శించి సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు ఎచ్చ శ్రీకాంత్, లకుమారపు మల్లయ్య, కర్నెకంటి రజినికాంత్ పాల్గొన్నారు.


# స్వామి కొబ్బరికాయలు పిరం..!

## కొండపైన వర్తకుల ఇష్టారాజ్యం

### ధరలు పెంచి వర్తకుల కొబ్బరికాయల దందా

### అధికారులతో కుమ్మక్కైన వర్తక సంఘం





**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : యాదగిరిగుట్ట దేవస్థానంలో కొబ్బరికాయలు పిరం అయ్యాయి. నిండా ముంచుతూ భక్తుల జేబులు వర్తకులు ఖాళీ చేస్తున్నారు. కొండపైన, కింద కేవలం దుకాణాల్లో కొబ్బరికాయలు అమ్ముకోవాల్సి ఉండగా గుప్పెడు తులసి దండ కలిపి రూ.100లకు అమ్ముతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానానికి రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు తరలి వస్తుంటారు. కార్తీక మాసం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారితో పాటు శివాలయంలోని శ్రీ పర్వతవర్ధని రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని అనంతరం కార్తీక దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ముక్కులు తీర్చుకుంటారు. కార్తీక మాసంలో నిత్యం భక్తులతో కిటకిటలాడే దివ్య క్షేత్రంలో కొబ్బరి కాయల సమర్పించుకోవడం ఆనవాయితీ. దీని ఆసరాగా చేసుకుని కొండ పైన వర్తకులు ఒక్కో కొబ్బరి కాయకు అదనంగా గుప్పెడు తులసి దండను కలిపి రూ. 100 అమ్ముతున్నారు. కొండ కింద పార్కింగ్ మైదానం వద్ద దేవస్థాన అనుమతి లేకుండా కొబ్బరి కాయలు అమ్ముతున్న వర్తకులను కట్టడి చేయాలని భక్తులు కోరుతున్నారు. కొబ్బరికాయలు రూ.100 లకు విక్రయించడం వల్ల భక్తులపై భారం పడుతుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మొక్కులు చెల్లించుకోలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. కొండ కింద దేవస్థానం వారే నేరుగా కొబ్బరి కాయల దుకాణాలు ఏర్పాటు చేసి దేవస్థాన సిబ్బందితో తక్కువ ధరలకు విక్రయించి భక్తులపై భారం పడకుండా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గతంలో ఈవోగా బాధ్యతలు చేపట్టిన ఏపూరి భాస్కర్ రావు భక్తుల సౌకర్యార్థం రెండు కొబ్బరికాయలు 80 రూపాయ లకు టెండర్ల నిబంధనలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేశారు. అంతకు మించి ఎక్కువ ధరలకు అమ్మితే టెండర్ రద్దు చేసేలా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం మరెన్నో కార్యక్రమాలను చేపట్టి భక్తుల నుంచి మన్ననలు పొందారు. ఆయన తర్వాత ఈవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటరావు వర్తకులపై దృష్టి సాధించకపోవడంతో ధర పట్టికల ఏర్పాటులో వర్తకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కొబ్బరికాయలు అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు కూడా వర్తకులతో కుమ్మక్కై నిద్రమత్తులో జోగుతున్నారు. ఇప్పటికైనా ఈవో వెంకటరావు తూతూ మంత్రంగా నిర్ణయాలు తీసుకోకుండా దుకాణాలకు ధరల పట్టికలను ఏర్పాటు చేసి అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

---



## ఆడపడుచు పెళ్లికి ఏజేఆర్ పెళ్లి కానుక

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండలం పహిల్వాన్‌పూర్ గ్రామానికి చెందిన పల్లపు మంగమ్మ, మల్లేష్ కుమార్తె వివాహ వేడుకల్లో ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులకి తన ఫౌండేషన్ ద్వారా రూ.10,000 అందించారు. గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : నవంబర్ 3 విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారులకు ఉన్నటువంటి హక్కుల గురించి స్పష్టంగా తెలియజేయడం జరుగుతుందని సూర్యాపేట డిఇ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జమ్మిగడ్డ దగ్గర ఉన్న సర్కిల్ ఆఫీస్ థర్డ్ ఫ్లోర్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా విద్యుత్ అధికారి (ఎస్ఇ) బి ఫ్రాంక్లిన్ అధ్యక్షతన వినియోగదారుల సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. వినియోగదారులు తమకు గల హక్కులను తెలుసుకొని వాటిపట్ల ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవచ్చన్నారు. విద్యుత్ అధికారులు ఎవరైనా సమస్యలపై స్పందించకపోతే సమావేశంలో తెలుపవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశానికి విద్యుత్ వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరై వినియోగించుకోవాలని కోరారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన మలిపెద్ది శ్రీధర్ విజయ లక్ష్మీ కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ సినియర్ నాయకులు సత్యనారాయణచారి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం రిపోర్టర్ పులి నర్సయ్య, సుద్దాల ఉపాధ్యాక్షులు నాయిని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన సమారాధన

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : సూర్యాపేట పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ సౌజన్యంతో పట్టణానికి సమీపంలోని గాంధీనగర్‌లో దివంగత నేత మీలా సత్యనారాయణ తోటలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరమశివునికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజనం చేశారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనతో అధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందన్నారు. సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తాయన్నారు. వన సమారాధనతో మన సంస్కృతి, సాంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కలగడంతోపాటు బంధం, స్నేహం బలపడతాయని అన్నారు. చిన్నారులకు, పెద్దలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్, మీలా వాసుదేవ్, దేవాలయ కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, తోట శ్యాంప్రసాద్, కక్కిరేణి శ్రీనివాస్, కలకోట లక్ష్మ య్య, పబ్బతి వేణు మాధవ్, కక్కిరేణి చంద్రశేఖర్, ఈగ దయాకర్, లక్ష్మ య్య, శ్రీరంగం రాము పాల్గొన్నారు.



---



## వైయస్ జగన్‌కు కుంభం ఆహ్వాన పత్రిక

**ప్రజాపక్షం/వలిగొండ** : నవంబర్ 7వ తేదీన హైటెక్స్‌లో జరుగబోయే తన కుమారుడు కుంభం శ్రీరామ్ రెడ్డి వివాహ వేడుకకు హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని బెంగళూరులోని ఆయన నివాసంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

**ప్రజాపక్షం/గరిడేపల్లి** : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా పాకిస్తాన్ పేరుతో బిజెపిపై అనవసరమైన, అబద్ధపు ఆరోపణలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి నాయకులు మండల కేంద్రంలో ఆదివారం సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు చిత్తలూరి సోమయ్య, జనగల శ్రీనివాస్, నర్సింగ్ అంజయ్య, మేకపోతుల వీరప్రసాద్, నర్సింగ్ నాగసైదులు, కాంపాటి రాజు, పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణతోనే బిసి రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బిసిలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్‌సభ, రాజ్యసభల్లో బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతిచేత ఆమోదింపచేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏంచేయలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో ఏం పెట్టలేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ సవరణ మాత్రమే బిసి రిజర్వేషన్లకు శ్రీరామరక్ష అని అన్నారు. పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిసిలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. బిసిల రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు కాబట్టి కాంగ్రెస్ చొరవ తీసుకోని ప్రైవేట్ బిల్లును పార్లమెంట్‌లో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి రాహుల్‌గాంధీ దగ్గరికి సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రం నుంచి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, ఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు,, మాజీ కౌన్సిలర్ కోల వెంకన్న, కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు వేముల లాలు, బిసి నాయకులు వెంకన్న, శ్రీనివాస్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మిక సంఘం ఏకగ్రీవం

**ప్రజాపక్షం/గరిడేపల్లి** : మండలంలోని కీతవారి గూడెం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో చనగాని పురుషోత్తం గౌడ్‌ను సొసైటీ చైర్మన్‌గా ఎన్నుకోగా, వైస్ చైర్మన్‌గా మండవ నాగేశ్వర రావు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్‌లు ఎన్నికయ్యారు. సొసైటీ డైరెక్టర్లుగా గుండు రమేష్ గౌడ్, పెండం వీరస్వామి గౌడ్, దొంతగాని అంజయ్య గౌడ్, నర్సింగ్ వీరాంజి గౌడ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. సైదయ్య, పోలంపల్లి ఆనందబాబు, మామిడి వెంకటేశ్వర్లు, బక్కయ్య, శ్రీనివాస్, గుండు రాంబాబు గౌడ్ సొసైటి సభ్యులు పాల్గొన్నారు.

# 317 బాధితులను తక్షణమే ఆదుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో 317 బాధిత ఉద్యోగులకు తక్షణమే న్యాయం చేయాలని ఎస్‌సిడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని టిఎన్‌జిఓ భవన్ లో తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఎస్‌సిడిడి స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 12 డిఎస్డివో పోస్టులను, సూపరెంటెండెంట్ పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఖాళీలను తక్షణమే నింపాలని అదేవిధంగా సూపరెంటెండెంట్ పోస్టులకు గెజిటెడ్ హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఉద్యోగస్తుల సమస్యలకు తక్షణమే మోక్షం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పిఆర్సి , ఆర్థిక బకాయిలను చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రణధీవ్ మాట్లాడుతూ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు సూపరింటెండెంట్ లకు కేసు డబ్బులు వరకు 1:1 బేసిక్ లో పదోన్నతి కార్యక్రమం ఉన్న పదోన్నతులు ఉండాలని అన్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.జైపాల్ ఆధ్వర్యంలో జరిగినఈ కార్యవర్గ సమావేశంలో ఉమెన్స్ వింగ్ స్టేట్ టిఎన్‌జిఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రాజు,హెచ్‌డబ్ల్యుఓస్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సలహాదారులు జె.సజన్ కుమార్, బి.గోపాలకృష్ణ, జి.సుధీర్ రహీముద్దీన్,కోశాధికారి కే.జీవన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇటికల వెంకటేష్, కె.సంపత్ కుమార్,శశికళ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.సంజీవ, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ వెక్కిరాల, కార్యవర్గ సభ్యులు ఎన్.చంద్రశేఖర్,ఆర్‌విఆర్ ప్రసాద్, రవి వర్మ విజయవర్ధన్, ఎ.రమేష్, హర్షవర్ధన్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 31.10.2025 నుండి తేది:05.11.2025 వరకు నిర్వహిస్తున్న శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తేది: 02.11.2025 ఆదివారం రోజున ఉ.8.00 గం.ల నుండి ద్వారతోరణ, ధ్వజకుంభ ఆరాధన, మూర్తి కుంభఆరాధన, చతుస్థానార్చన, నిత్యహోమాలు, పూర్ణాహుతి, తదుపరి ఉ.10.00గం.లకు శ్రీ స్వయం భూస్వామి వారికి నవకలశ స్నపనం నిర్వహించారు. తదుపరి హనుమత్ వాహనం మాడవీధులలో కళాకారుల నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు చేసి బలిహరణం, నివేదన తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీకార కూచిపూడి ఆర్ట్ అకాడమీ కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన తదుపరి వలిగొండకు చెందిన కళాకారులచే నరసింహస్వామి చెంచులక్ష్మి పరిణయం నిర్వహించారు. నేడు ఉ.11.00 గంటలకు శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నందున భక్తులందరూ శ్రీస్వామివారి కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి కృపాకటాక్షములు పొందగలరని కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు తెలిపారు. పూజా కార్యక్రమాలలో యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, దేవస్థానం చైర్మన్



కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు అర్రూర్ వెంకటేష్, రేఖల ప్రభాకర్, బండి రవికుమార్, గుండు జగన్ మోహన్ రెడ్డి, ఈతాప రాములు, గ్రామ పెద్దలు, అర్చకులు, సిబ్బంది , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా గార్మీ వేడుకలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఆదివారం లైట్ వెహికల్ మోటార్స్ ఓనర్ అండ్ డ్రైవర్ ఆధ్వర్యంలో గార్మి పండుగ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయీద్, సామాజికవేత్త జాడి రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ సర్వమతాల సారాంశం ఒక్కటేనని అన్నారు. కులమతాలకు అతీతంగా గార్మీ వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగానాయక్, ఆల్ ఇండియా మహిళా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ షేక్ జాను, రీజ అంబులెన్స్ సర్వీస్ రిజా సయ్యద్, యూనియన్ అధ్యక్షులు ఎస్‌కె.సయ్యద్, కార్యదర్శి ఖయ్యూం, అఫ్జర్‌అలీ, పట్టేటి వెంకన్న, జానయ్య, బండి బాబా, ఎర్ర రాజు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం లో రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని నేతాజి సుభాష్ చంద్ర బోస్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గడ్డం మహేష్,నాయకులు మండల వెంకన్న ఫకీర్ మోహన్ రెడ్డి,మిర్యాల వెంకటేశం,కటకం శ్రీధర్, దొండ ముతేష్, బొంత లక్ష్మి అక్కేనిపల్లి బలరాం,దాసరి కృష్ణ,సత్యనారాయణ, శరత్ తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ ప్రచారంలో సాగర్ ఎమ్మెల్యే జై వీర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హాలియా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు మద్దతుగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం యూసుఫ్ గూడ డివిజన్ పరిధిలో గడపగడపకు వెళ్లి హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు వివరించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రజలు అభివృద్ధి వైపే ఉన్నారని ప్రతిపక్ష పార్టీకి దిమ్మతిరిగేలా తీర్పు చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,ఎడవల్లి నరేందర్ రెడ్డి,చింతల చంద్రారెడ్డి,మజాహార్ మొయినుద్దీన్,పొదిల కృష్ణ,మదన్ రెడ్డి,రావుల శ్రీనివాస్,గౌస్,రాజేందర్ రెడ్డి,జగన్,భానుచందర్ రెడ్డి,నకిరేకంటి సైదులు,అమరేందర్ రెడ్డి,రంజిత్,సింగారపు నాగేష్,పోలే మధు,అంజి,విగ్నేష్,లింగారెడ్డి,రజిని తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కార్తీక మాసం సందర్భంగా చిలుకు ద్వాదశిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని తులసి నగర్ హనుమాన్ దేవాలయమలో కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పోతుల పాటి శివప్రసాద్,రంగాపురం హరీష్,హనుమంతచార్యులు ఆలయ సిబ్బంది శేఖర్రీ,నివాస్,భక్తులు నాంపల్లి భాగ్య,మహేశ్వరి, లక్ష్మీ,శ్రీదేవి,కవిత,మహేశ్వరి,సుమలత,భక్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని ప్రజలు అమలు కానీ ఆరు గ్యారెంటీలపై నిలదీయడంతో అసహనానికి లోనైన ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బిజెపిపార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రం లో బీజేపీ నాయకులు సీఎం విధానానికి వ్యతిరేకం గా నినాదాలు చేస్తూర్యాలీ చేపట్టి అనంతరం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్,మండల ఉపాధ్యక్షుడు నోముల రాజు,ప్రధాన కార్యదర్శులు అక్కెన పల్లి సత్తయ్య,బిళ్ళకంటి శ్రీకాంత్,పాల్వాయి భాస్కర రావ్ పాల్గొన్నారు.

